క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆత్మకూరు: కొత్తగట్టు, మల్కపేట గ్రామాలలో శుక్రవారం ఉదయం 7 నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ ఏఈ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మల్కపేట 11కేవీ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

నడికూడ మండలంలో..

నడికూడ: మండలంలోని కంఠాత్మకూర్, ధర్మారం, రామకృష్ణాపూర్ గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత, తదితర పనుల కారణంగా శుక్రవారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ కె.విశ్వప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

ధర్మసాగర్ మండలంలో..

ధర్మసాగర్: మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ ధర్మసాగర్ ఏఈ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా దేవునూర్ 11కేవీ ఫీడర్, మల్లక్‌పల్లి 11 కేవీ ఫీడర్ పరిధిలోని గ్రామాలలో శుక్రవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలో..

ఐనవోలు: మండలంలోని కొండపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని ముల్కలగూడెం 11 కేవీ ఫీడర్ పరిధిలో చెట్టు కొమ్మల కత్తిరింపు, లైన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏఈ శివకుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ముల్కలగూడెం, నర్సింహులగూడెం గ్రామ విద్యుత్ వినియోగదారులతో పాటు వ్యవసాయ కనెక్షన్‌లు కలిగిన వారికి విద్యుత్ నిలిపివేస్తామని తెలిపారు. రైతులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు.

'దాడికి పాల్పడిన మహిళను శిక్షించాలి'

పరకాల: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడికి పాల్పడిన మహిళను చట్ట పరంగా శిక్షించాలని పరకాల మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని పక్షంలో పారిశుద్ధ్య కార్మికుల ఆందోళనకు మద్దతు పలి కి పోరాటం తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు.

మహనీయుల ఉత్సవ కమిటీ ఎన్నిక

ఎల్కతుర్తి: తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక జరిగింది. ఇందులో చైర్మన్‌గా నార్లగిరి శ్రీనివాస్, వైస్ చైర్మన్‌లుగా ఆరెపల్లి చంద్రమౌళి, పాక రమేష్ ప్రధాన కార్యదర్శిగా అంబాల సుమన్, కార్యదర్శులుగా చిలుముల వినోద్, చల్లూరి వేణు, కడారి హరీష్, కోశాధికారిగా మారుపాక రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంబాల రమేష్, కొలుగూరి రమేష్, ఈర భీమ్, దాట్ల నరేష్, రాజుయాదవ్, సలహాదారులుగా మేకల చేరాలు, అంబాల ఆనంద్, గొర్రె మహేందర్, అంబాల ఆర్యాన్‌రాజ్, రేనుకుంట్ల సాంబయ్య, సంజీవ్, రమేష్, వెంకన్న ఎన్నికయ్యారు.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరుతున్న నాయకులతో ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లికి చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ఖాతా అశోక్, బర్ల ప్రకాష్, అరూరి రాజేష్, కంజర్ల సన్నీ, నరేష్, గుండపు రవితేజ, నాయిని రంజిత్, కత్తెరసాల కార్తీక్, ఎండీ హలీల్‌పాషా తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, సీనియర్ నాయకుడు దండు కిషన్, బీజేవైఎం వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ గుండపు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్

కమలాపూర్ : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ఎల్కతుర్తి: ముల్కనూర్‌లో..



దామెర: ఊరుగొండలో..



- ఈద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు
- అలాయ్.. బలాయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు

రంజాన్ వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు ఉదయమే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలు, మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అలాయ్..బలాయ్ తీసుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా, ప్రార్థనలతో ఈద్గాలు, మసీదులు సందడిగా మారాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఐనవోలు : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పరకాల : ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



శాయంపేట: ఈద్గా మైదానంలో..



వేలేరు ఈద్గా వద్ద..



ఆత్మకూరు: గూడెప్పాడ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయాలి



ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న కిషన్‌రావు

నడికూడ: ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నీరు లేక ఎండిపోయిన యాసంగి వరి పంటలను గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరగడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటడంతో పలు గ్రామాలలోని చెరువులు, వ్యవసాయ బావులలో నీరు లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పొలాలు చివరి దశలు ఉన్నాయని, ఎస్సారెస్పీ జలాలు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.

న్యాయం చేయాలని మంత్రికి వినతి

ఖిలా వరంగల్ : భూ అక్రమణకు పాల్పడిన కబ్జాదారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు ఇక్బాల్ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కోరారు. గురువారం రంజాన్ సందర్భంగా ఖిలా వరంగల్ ఈద్గాకు వచ్చిన మంత్రిని కలిసి ఇక్బాల్ వినతిపత్రం అందజేశాడు. వరంగల్ 36వ డివిజన్ చింతల్‌లో 444 సర్వే నంబర్‌లోని 277 గజాల స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయంపై మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశానని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు మంత్రికి విన్నవించారు. స్పందించిన మంత్రి సురేఖ వెంటనే బందోబస్తులో ఉన్న సీఐ మల్లయ్యను వాస్తవాలు పరిశీలించి బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించారు.

రైతులపై బీఆర్‌ఎస్‌ది కపట ప్రేమ

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి



మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి, అశోక్‌రెడ్డి

ఎల్కతుర్తి: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ తన ఉనికి కాపాడుకునేందుకే రైతులపై కపట ప్రేమ చూపిస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టీపీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో పంట నష్టపోయిన రైతులకు ఎంత పరిహారం చెల్లించారో చెప్పాలన్నారు. నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ కూడా నిర్మించిన పాపాన పోలేదన్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే మూడు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. మిగతా పథకాలు కూడా నేరవేర్చేందుకు రెడీగా ఉందన్నారు. పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మేడిగడ్డ నిర్మాణం మీద చర్చకు పిలిస్తే ముఖం చాటేసిన బీఆర్‌ఎస్ నాయకులకు నేడు పంట పరిహారం అంశం మీద మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, శనిగరం వెంకటేష్, బచ్చు బాబురావు, రవి, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బస్సెక్కాలంటే.. 3 కిలోమీటర్లు నడవాల్సిందే..



నడుచుకుంటు మండలకేంద్రానికి వస్తున్న ప్రయాణికులు



ఆత్మకూరు-కామారం డబుల్‌రోడ్డు

- ఏళ్ల తరబడి ప్రయాణికుల ఇబ్బంది
- డబుల్ రోడ్డు ఉన్నా బస్సు కరువు..
- పట్టించుకోని పాలకులు

ఆత్మకూరు: ఆధునిక యుగంలోనూ ఓ గ్రామానికి బస్సు సౌకర్యం లేదంటే ముక్కున వేలేస్కోవాల్సిందే.. ఆ గ్రామంలో 3వేలకు పైగా జనాభా ఉంటుంది. అయినా బస్సు సౌకర్యం లేదు. దీంతో గ్రామస్తులు రాకపోకలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది మండలంలోని కామారం వాసుల దుస్థితి. ఈ విషయంపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకున్నా ఫలితం లేదు. 15 సంవత్సరాల నుంచి ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. గతంలో కామారం-హనుమకొండ బస్సు సర్వీస్ నాలుగు ట్రిప్పులు నడిచేది. ఎందుకు నిలిపివేశారో తెలియదు కాని ప్రజలకు మాత్రం కష్టాలు మిగిలాయి. కామారం నుంచి ఆత్మకూరు మండలకేంద్రం 3 కిలోమీటర్లు ఉంటుంది. హనుమకొండ, వరంగల్ వెళ్లాలంటే గ్రామం నుంచి 3 కిలోమీటర్లు నడిచి ఆత్మకూరు వెళ్లి అక్కడి నుంచి నగరానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ప్రయాణంలో వృద్ధులు, పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది. ఇక్కడి నుంచి నిత్యం విద్యార్థులు, చిరు ఉద్యోగులు, వ్యాపారులు నగరానికి వెళుతుంటారు. ఫలితంగా రవాణా పరంగా ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.రాత్రి వేళ అత్యవసర పరిస్థితుల్లో రవాణ సౌకర్యం లేకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. కాగా, కామారం మీదుగా డబుల్ రోడ్డు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడం విచిత్రంగా ఉందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

బస్సు లేక ఇబ్బంది పడుతున్నాం



మాగ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. వైద్యం కోసం ఆత్మకూరు మీదుగా వరంగల్‌కు వెళ్లాల్సిందే. పిల్లలు కూడా చదువులకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు.

-కాసర్ల రజిత, కామారం

కామారం-హనుమకొండ బస్సు నడపాలి



కామారం-హనుమకొండకు బస్సు నడపడానికి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి. రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం వెంటనే మా ఊరికి బస్సు సౌకర్యం కలిపిస్తే బాగుంటుంది.

-బూర వరుణ్, ప్రయాణికుడు

జ్యోతిరావు పూలే సేవలు వెలకట్టలేనివి



కమలాపూర్: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ మల్లయ్య తదితరులు



ఎల్కతుర్తిలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ధర్మసాగర్: పూలే విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎంఎస్‌పీ నేత శ్రీనివాస్

- సీఐ హరికృష్ణ
- పలుచోట్ల ఘనంగా పూలే జయంతి

కమలాపూర్: మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు వెలకట్టలేనివని సీఐ హరికృష్ణ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల ఎన్‌సీసీ, ఎన్‌జీసీ విద్యార్థుల ఆ ధ్వర్యంలో గురువారం కమలాపూర్‌లో పర్యావరణ పరిరక్షణ, ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్సై వీరభద్రరావుతో కలిసి సీఐ హరికృష్ణ ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పర్చేందుకు ఇలాంటి ర్యాలీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంజేపీ ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య మాట్లాడుతూ మహిళా విద్య, అభివృద్ధికి నాంది పలికిన జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు. అనంతరం గురుకుల పాఠశాలలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఏటీపీ రవి, డిప్యూటీ వార్డెన్ రమేష్, ఏఎన్‌ఓ విజయ్, ఉపాధ్యాయులు రజిత, దీప, అశోక్, నాగరాజు, వెంకటేష్, చంటి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలు సంఘాల నాయకులు అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతి, బాలిక విద్య, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి పూలే అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, శనిగరం వెంకటేష్, గొర్రె మహేందర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లిలో..

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్, కొత్తపల్లిలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వాతి, నాగరాజు, కరుణాకర్, వెంకటేశ్వర్లు, డ్యాగల సారయ్య, కొమురయ్య, శ్రీనివాస్, సునీల్, చంటి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, ఎంఎస్‌సీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్.. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె కల్యాణ్, సొంపెల్లి అన్వేష్, చిలుక రాజు, మట్టడ బాలస్వామి, సింగారపు పవన్, మాచర్ల బాబు, సింగారపు అరవింద్, నక్క విక్కి, నందు, నిమిల్, సాగర్, సల్మాన్, సందీప్, అర్చ, తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాకలో..

శాయంపేట : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండలంలోని పత్తిపాకలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ముందు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీఎస్‌ఎఫ్, బీఎస్‌ఎస్ అధ్యక్షులు నాలికే ప్రతాప్, మగ్గం సుమన్ మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావు పూలే సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో నాయకులు మంద సురేష్, సతీష్, క్రాంతి, వేణు, శ్రీకాంత్, ప్రశాంత్, కుమార్, రాజశేఖర్, మీనాచారి, రామ్, ప్రమోద్ పాల్గొన్నారు.

ఎంజేపీలో..

మండల కేంద్రంలోని ఎంజేపీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతే రాజ్‌కుమార్.. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరకాలలో..

పరకాల: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని గురువారం పరకాలలో ఘనంగా నిర్వహించారు. సీతారాంపూర్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహానికి బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ కౌన్సిలర్స్, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు.



పరకాల: పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పులుకుర్తిలో..

దామెర: మండలంలోని పులుకుర్తిలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి, ఎంపీటీసీ గోవిందు సంధ్యఅశోక్, మాజీ సర్పంచ్‌లు పెరుక సత్యం, గన్ను సరస్వతీవెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బొల్లం వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచ్ అరుణాదయాకర్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అమరవాది రవి నాయకులు కోట నర్సయ్య, బొల్లెపల్లి మధు, తండ వెంకన్న, అమరవాది సారంగపాణి, బొల్లపెల్లి పరమేష్, పెండ్లి తిరుపతి, కొట్టం రాజు, పాన్నాల రాజు, రమేష్, తీగల లక్ష్మణ్‌గౌడ్, రవి, వెంకన్న, రాజేష్, ఎల్లగౌడ్, నరేష్, రమేష్, రాజ్‌కుమార్, శివకుమార్, కృష్ణంరాజు, అశోక్ పాల్గొన్నారు.



శాయంపేట: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్



దామెర : పులుకుర్తిలో పూలే చిత్రపటానికి పూలమాలవేస్తున్న గ్రామస్తులు



ఐనవోలు: పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పి స్తున్న బీసీ సంఘం నాయకులు

'సఖి' సేవలు వినియోగించుకోవాలి

- సఖి వన్ స్టాప్ కేంద్రం లీగల్ కౌన్సిలర్ ఎ.శ్రీదేవి, కేస్ వర్కర్ వి.వినీల

కమలాపూర్: మహిళలు.. సఖి కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సఖి వన్ స్టాప్ కేంద్రం లీగల్ కౌన్సిలర్ ఎ.శ్రీదేవి, కేస్ వర్కర్ వి.వినీల సూచించారు. గురువారం మండలంలోని గూడూరులో సఖి వన్ స్టాప్ కేంద్రం హనుమకొండ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న కారణాలతో విడిపోయే దంపతులను కలపడం, వరకట్న, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు, ఇతర వేధింపుల కారణంగా మానసికంగా కృంగిపోయే మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడం కోసం సఖి వన్ స్టాప్ కేంద్రం పని చేస్తోందన్నారు. తమ సమస్యలపై సాయం కోసం సఖి కేంద్రానికి వచ్చే మహిళలకు ఉచితంగా కౌన్సెలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సాయం, తాత్కాలిక వసతి వంటి సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలు తమ సమస్యలపై 0870-2452112 నంబర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓ సుజాత, తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి, వినీల

బీఆర్‌ఎస్ గెలుపునకు పోరాడాలి

మడికొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఉద్యమకారులు సైనికుల్లాగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఉద్యమకారుడు గంగారపు వీరేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో సీనియర్ నాయకులు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజల్లో క్యాడర్ బలంగా ఉందని, ఉద్యమకారులు, ముఖ్యనాయకులు పార్టీ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు వస్కుల దేవేందర్, గడ్డం ఐలయ్య, రాసమల్ల రాజు, వెంకటస్వామి, బరిగల కృష్ణమూర్తి, పైడిపాల రవీందర్, కాలేశ్వరపు రాజేందర్, గాండ్ల బిక్షపతి, ఈదురు అనిల్, మాచర్ల విజయ్, పల్లపు రాజ్‌కుమార్, పల్లపు అశోక్, నర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.